పాక్ యుద్ధ ఖైదీలకు భారత్ సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారతలో గల పాక్ యుద్ధ ఖైదీలకు ఇప్పటి వరకు అలవెన్సుల రూపంలో 67 లక్షల 29 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని, యుద్ధ ఖైదీల అహారానికై 1 కోటి 2 లక్షల 5 వేల రూపాయలు, క్రీడా తదితర సౌకర్యాలకై అదనంగా మరో 28 వేల ఖర్చయిందని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు. లోక్‌సభలో ప్రశ్నకు సమాధానమిస్తూ జెనీవా విదంధనల ప్రకారం పాక్ ఖైదీలు పాక్ రేడియో ప్రసారాలు వినడానికి కూడా అనుమతిస్తున్నామని, భారత యుద్ధఖైదీలు అనాకాశవాణి ప్రసారాలు వినడానికి అనుమతిస్తున్నదీ లేనిదీ రెడ్‌క్రాస్ ధృవీకరించలేదని జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

కలకత్తా నుంచి లండన్‌కు కొత్త విమాన సర్వీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

నవంబరు 3 వ తేదీ నుంచి కలకత్తా నుంచి లండన్‌కు కొత్త విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు నేడు లోక్‌సభలో పౌర విమానయాన మంత్రి శ్రీ కరణ్‌సింగ్ తెలియజేశారు.

గత కొలది సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్‌లో అస్తవ్యస్త పరిస్థితి నెలకొని వున్నందువల్ల విదేశీ విమాన యాన సంస్థలు కలకత్తానుంచి ఉపసంహరించుకున్నాయని అయన తెలిపారు.

కలకత్తా, బోయింగ్ మర్య 1974 లో బోయింగ్ - 747 సర్వీసు ప్రారంభించ బడవచ్చునని అయన తెలిపారు.

పాక్-బంగ్లాదేశ్ సంబంధాలు

భుట్టో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

తనను కలుసుకోవలసిన అవసరాన్ని ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ గుర్తిస్తే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య అనిశ్చిత సమస్యలు అన్ని పరిష్కరించ బడతాయని అధ్యక్షులు భుట్టో చెప్పారని పాకిస్తాన్ రేడియో తెలియ చేసింది.

స్విస్ టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ షేక్ అనుసరించిన "ప్రతికూల వైఖరి"వల్ల విదారం వ్యక్తంచేస్తూ, పుకో గతికి అటువంటి వైఖరి దోహదం చేయదన్నారు.

నిన్న భుట్టో ప్రకటనచేస్తూ పాకిస్తాన్-బంగ్లాదేశ్ ప్రభుత్వాలమధ్య సంబంధంపుండే విధంగా చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.

ప్రభుత్వ రంగంలో ప్రయివేటు రంగానికి తావు లేదు

శ్రీ డి. పి ధార్

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ప్రభుత్వ రంగంలో పాల్గొనవలసిందిగా ప్రయివేటు రంగాన్ని ఆహ్వానించే ప్రశ్నే లేదని ప్రణాళికాశాఖమంత్రి శ్రీ డి. పి. ధార్ ప్రణాళికాశాఖ పార్లమెంటరీ సంప్రతింపుల కమిటీలో తెలియజేశారు. సంయుక్త రంగాన్ని నిర్వచించేటప్పుడు, ఆ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసి జరుగుతుందని అన్నారు.

ప్రణాళిక అమలు, గ్రామస్థాయి ప్రణాళికల అమలులో రాజకీయంతో నిమిత్తం లేకుండా ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని అన్నారు.

పెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయటంలో, ప్రణాళికలను అమలు పరచడంలో ఎదురౌతున్న చిక్కులను అధిగమించానికి తగిన చర్యలు తీసుకోవాలని చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు సూచించారు.

ఉగండా భారతీయులు బొంబాయి రాక

బొంబాయి, ఆగస్టు 25

ఉగాండాలో బ్రిటిష్ పాస్టు పోర్టులతో స్థిర నివాస హోదాగలిగిన 48 మంది, నిన్న సమున్న సూపర్ తూర్పు ఆఫ్రికా నుండి బొంబాయికి చేరుకున్నారు.

భారతదేశంలో వారు 2 నెలలపాటు వుండటానికి కేంద్ర ప్రభుత్వ అనుమతించింపని అధికార వర్గాలద్వారా తెలియచేయబడింది.

ఉగాండాలోని తమ బంధువులను కలుసుకొనేందుకు, భారతీయ పాస్టు పోర్టులలో ఉగాండాలో స్థిరనివాసహోదాగలిగిన 47 మంది భారతీయులు ఆగస్టు 5 లేదీన టోర్ బందరులోని సుదూర రాష్ట్రం రేవునుండి బయలు దేరారు.

వారు మేంబసా, దారు ఇసలాంలకు చేరాల్సివుంది.

వారి వారు ప్రయాణం చేస్తున్న "మేజపరొటిక కెన్యా, లేక టాంజానియాచేరే సరికి అదేరోజుల్లో ప్రవేశాన్నిఅటంక పరచడం జరిగింది.

ఆ ఓడ నిర్వాసితులతో బొంబాయిరేవుకు తిరిగి వచ్చింది.

బ్రిటిష్ పాస్‌పోర్టులతోవున్న భారతీయుల భవిష్యత్ అనిశ్చితంగావుంది.

కొంతమంది భారతదేశంలో విద్యను పూర్తి జేసుకొని ఉగాండా చేరాల్సివుంది.

ఎ. ఐ. సి. సి. వీసరీ సమావేశం కలకత్తాలో

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఎ.ఐ.సి.సి. వీసరీ సమావేశం డిసెంబర్ అఖరి వారంలో కలకత్తాలో జరుగుతుందని భావించబడుతోంది.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షి నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మను కలుసుకున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా వున్నదని, సమావేశ స్థలాన్ని మరొకచోటికి మార్చవద్దనికోరారు.

'ఇస్కో' స్వాధీనం బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

ఇస్కో స్వాధీనానికి సంబంధించిన బిల్లును పార్లమెంటు ఆమోదించింది. క్రితం లోనే లోక్‌సభ ఆమోదించిన యీ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

ఇస్కో స్వాధీనంవల్ల అన్ని పార్టీలకు చెందిన సభ్యులు హర్షాన్ని వెల్లడించారు.

బిల్లుపై జరిగిన చర్చకు ఉక్కుశాఖ మంత్రి శ్రీ మోహన్‌కుమార్ మంగళం సమాధానమిస్తూ ఇస్కోను ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించేపనేలేదని పునరుద్ఘాటించారు.

దేశ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే టిస్కోకంపెనీ యాజమాన్యాన్నికూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని అయన అన్నారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

ఆస్తిపన్నుల వసూళ్ళపై మున్సిపాలిటీలకు ఉత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 25

మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరు సూచించిన విధంగా లేక మునిసిపాలిటీలు అంగీకరించిన విధంగా సవరించబడిన ఆస్తి పన్నులను 1972 అక్టోబరునుంచి విధించడానికి అంగీకరిస్తూ తీర్మానాలు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని 69 పుర పాలక సంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ఈ విషయంలో జారీచేసే నోటిఫికేషన్ ప్రకారం ఆయా పురపాలక సంస్థల కమిషనర్లు ఆస్తిపన్నుల సవరణను వాల్యూవేషన్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు.

ఆగస్టు 18 వ తేదీన జారీచేసిన ఈ ఉత్తరువులో ఈ విషయంలో యింకేదైనా పని మిలిగిపోయి వుంటే దాన్ని పూర్తిచేసి, కొత్తగా ప్రత్యేక నోటీసులు జారీచేయనవసరం లేకుండా సవరించబడిన పన్నులవివరాలు నోటీసులు జారీకి అంతా సిద్ధం చేయవలసిందని మున్సిపల్ కమిషనర్లను అదేశించారు.

ప్రభుత్వం మరొక ఉత్తరువులో 1970 ఏప్రిల్ 1 న సవరించిన విధంగా ఆస్తి పన్నుల వసూళ్లను నిలిపివేస్తూ లోగడ జారీచేసిన ఉత్తరువును రద్దుచేసి హైకోర్టు నుంచి స్టే ఉత్తర్వులు పొందిన పిటిషనర్లను మినహాయించి మిగతా వారందరి దగ్గర నుంచి 1970 అక్టోబరు నాటినుంచి కొత్తగా సవరించిన పన్నులను వసూలు చేయవలసిందిగా విజయవాడ మునిసిపాలిటీని అదేశించింది. 14 మంది లుట్టి స్టే ఉత్తర్వులు పొందారు.

1970 అక్టోబరునుంచి కొత్త పన్నులు వసూలుచేయవలసిందిగా కూర్కూపూర్ పుర పాలక సంస్థానికి కూడా యిట్టి ఉత్తర్వు జారీ చేశారు.

సవరించబడిన ఆ పన్నులు 1972 అక్టోబరు 1 నుంచి ఈ క్రింది 69 మునిసిపాలిటీలలో అమలులోకి వస్తాయి.

ఆదిలాబాద్, బెల్లంపల్లి, నాలాపూర్, పిఠాపురం, నారాయణపేట, అమలాపురం, అదిలాబాద్, బస్సుం. సంద్వాల, అనంతపురం, సదాశివపేట, ఒంగోలు, గద్వాల, సకినరావుపేట, నిర్మల్, దామర్ల, ఏలూరివట్టం చెన్నా, హిందూపూర్, రాయచర్లు, కడప పెద్దాపూర్, పుట్టపర్తి, నర్సాపూర్, నల్గొండ, తుని, కదిరి, కర్నూలు, సిద్దిపేట, గూడూరు, గుంతకల్, సంగారెడ్డి. విజయవాడ, అనకాపల్లి, పార్వతీపురం, శ్రీకాకుళం, శ్రీరాజాస్తి, జాడేపల్లిగూడెం, ధర్మవరం, మదనపల్లి, మంచిర్యాల, తాండూరు, మందపేట, రామచంద్రపురం, రాజమండ్రి, చెరకలూరిపేట, ఏలూరు, మచిలీపట్నం, ప్రొద్దుటూరు, కరీంనగర్, బోధన్, గుండూరు, పెద్దాపురం, అడోని, నెల్లూరు, పొన్నూరు, భోనగిరి, రేపల్లె, తిరుపతి, గుడివాడ, చిత్తూరు, తెనాలి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పాలకొల్లు కాకినాడ, కొవ్వూరు, భీమవరం.

ప్రకాశం శతజయంతి ఉత్సవాలు

విజయవాడ, ఆగస్టు 26

విజయవాడ తాలూకా కంకిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 23 వ తేదీ కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవాలు జరిగాయి.

కంకిపాడు గ్రామ సర్పంచ్ శ్రీ చిన్నం సూరయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ ప్రకాశం చిత్రపటాన్ని శ్రీ పై. ఉమా మహేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సభ జరిగింది.

శ్రీ ప్రకాశం పేరలను శ్రీ అక్కినేని భాస్కరరావు (యం.యార్.ఎ.) శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీ కోనేరు రంగారావు వివరించారు.

పోరంకిలో

పోరంకి గ్రామ సర్పంచ్ శ్రీ చమర్తి మోహన రంగయ్య అధ్యక్షతన శ్రీప్రకాశంశతజయంతి ఉత్సవాలు సైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా అటల పోటీలు నిర్వహించబడ్డాయి.

శ్రీ ప్రకాశంపంతులు చిత్రపటాన్ని గ్రామవీధులలో ఊరేగించారు.

రాజమండ్రిలో

రాజమండ్రిలో ఈ నెల 23 వ తేదీ ఆంధ్ర కేసరి యువజన సమితి అధ్యక్షతన ప్రకాశం శతజయంతి ఉత్సవం జరిగింది.

శ్రీ ప్రకాశం చిత్ర పటాన్ని శివపురి పెట్టి పుర వీధులలో ఊరేగింపుగా ఆంధ్ర కేసరి కంచు విగ్రహం వద్దకు తీసుకవచ్చారు.

అనంతరం సుబ్రహ్మణ్య మైదానంలో శ్రీ కొప్పెర్లిపాటి రాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

ఈ ఉత్సవం సందర్భంగా కవి సమ్మేళనం కూడా జరిగింది. స్థానిక కళాశాల విద్యార్థినీ, విద్యార్థులను ప్రకాశం జీవితంపై వక్తృత్వ పోటీ జరిపారు

చిత్తూరులో

ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవ సభకు లోక్‌సభ మాజీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ వల్లియప్పన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ తదితరులు ప్రసంగించారు.

నెల్లిమర్లలో

ఆంధ్ర కేసరి శతజయంత్యుత్సవం నెల్లిమర్లలో నేడు జరిగింది. సమితి అధ్యక్ష, ప్రదుత్వ బాలికల కళాశాల, రామతీర్థం హైస్కూళ్ళలో సభలు జరిగాయి

జూనియర్ కళాశాలలో జరిగిన బహిరంగ సభకు సమితి అధ్యక్షులు శ్రీ డి.ఎస్.వి ఐ రామరాజు అధ్యక్షత వహించారు.

క్రీడారంగం

మార్చ్‌పాస్టుతో ఒలింపిక్ క్రీడలు ప్రారంభం

మ్యూనిచ్, ఆగస్టు 26

ఎనిమిది శతాబ్దాలనాటి ఆచారం మీదట్ల పొడవుగల కొమ్ముబూర మోతవినిపిస్తుండగా 10 వేల మంది క్రీడాకారులతో జరిగిన మార్చ్‌పాస్ట్‌లో 20 వ ఒలింపిక్ క్రీడలు నేడు యిక్కడ ప్రారంభమయ్యాయి.

80 వేల మంది ప్రేక్షకులు కూర్చొనగల విశాలగల స్టేడియంపై ఈ పోటీలలో పాల్గొంటున్న 122 దేశాల పతాకాలు రెపరెపలాడుతున్నాయి

హిట్లరుచే నాడీపడడానికి బ్రిటన్ ప్రధాని చాంబర్లీన్ 34 సంవత్సరాల క్రితం విమానంలో దిగిన విమానాశ్రయంలో ఈ పోటీలు ఏర్పాటు చేయబడ్డాయి.

పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులంతా మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు.

చెడుగుడు పోటీల్లో లేగుంటపాడు జట్టు విజయం

లేగుంటపాడు, ఆగస్టు 26

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా లేగుంటపాడులో ఈనెల 19, 20 తేదీలలో జిల్లా చెడుగుడు పోటీలు జరిగాయి. లేగుంటపాడు యువజన సంఘం ఈ పోటీలను ఏర్పాటు చేసింది. మొత్తం 20 జట్లు పోటీలో పాల్గొన్నాయి.

పోటీలలో లేగుంటపాడుజట్టు విజయాన్ని పాదించింది. బుచ్చిరెడ్డిపాలెం జట్టు రెండవ స్థానాన్ని పొందింది.

20 వ తేదీ సాయంత్రంగ్రామ సర్పంచ్ శ్రీ జి. రామచంద్రయ్య పోటీలలో గెలిచిన జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు.

మ్యూనిచ్‌కి మంత్రి శ్యామ్‌రావు

హైదరాబాదు, ఆగస్టు 27

మ్యూనిచ్‌లో జరిగే ఒలింపిక్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ [illegible] రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీ యం.ఆర్. శ్యామ్‌రావు హాజరవుతున్నారు.

మ్యూనిచ్ క్రీడలకెళ్ళేందుకుగానూ యిక్కడ నుంచి రేపు ఉదయం అయన ఢిల్లీ బయలుదేరి వెళతారు.

పేగ్ పేజీలు 15 పైసలు

ఒక్కొక్క అణాకన్నా మాత్రమే కరాడీ పోటీలో తరపున ఆడినవారిని సీనియర్ [illegible] చదరంగం జరుగుతుంది. అక్టోబరులోగా పోటీలలో పాల్గొనదలచిన టీములను సమాచారం చేయించుకోవాలి. క్లబ్ కార్యదర్శి శ్రీ వి. కొండలరావు పేరుతో వుత్తర ప్రత్యుత్తరాలు జరపాలి

3 వ గోల్డుకప్ బ్రిడ్జి టోర్నమెంట్లు

కాకినాడ, ఆగస్టు 26

స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సెప్టెంబరు 9, 10, 11, 12 తేదీలలో 3 వ గోల్డుకప్ బ్రిడ్జి టోర్నమెంట్లు జరుగుతాయి.

పోటీలలో పాల్గొన దలచిన వారు సెప్టెంబరు 2 వ తేదీలోగా ప్రవేశ రుసుముతో సహా దరఖాస్తులను డాక్టర్ ఏ. వి. వి. సత్యనారాయణమూర్తి, (డాక్టర్ కోట్నిస్ సర్వింగ్ హోం, కాకినాడ.1)కి పంపవలసి వుంది.

అంతరిక్ష యాత్రికునికి స్వర్ణ పతకం

మ్యూనిచ్, ఆగస్టు 26

20 వ ఒలింపిక్ క్రీడల సందర్భంగా అమెరికా యాత్రికునికి గౌరవప్రదంగా స్వర్ణ పతకాన్ని అంద చేశారు.

నర్సాపురం టీచర్ల సమ్మెకు సంఘీభావం

భిక్షాటన చేస్తున్న టీచర్ల దయనీయ పరిస్థితిపై శ్రీ విజయరామరాజు ప్రకటన

నర్సాపురం, ఆగస్టు 26

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మున్సిపల్ ఉపాధ్యాయుల వైఖాయింపు సమ్మెకు సంఘీభావంగా ఈనెల 17 న పౌర సభ జరిగింది.

ఈనెల 20 వ తేదీన మొగల్తూరు సమితి గ్రామాలివ్యక్తి ఆఫీసర్ల సంఘం సమావేశమై ఉపాధ్యాయులకు సంఘీభావం ప్రకటిస్తూ తీర్మానించారు.

21 వ తేదీన నర్సాపురం వై. ఎన్. కాలేజి సిబ్బంది ఉపాధ్యాయులకు సంఘీభావంగా ఒక రోజు సమ్మె చేశారు. 22 వ తేదీన వై. ఎన్. కాలేజి విద్యార్థులు సమ్మె చేయటకు పూనుకోగా ప్రిన్సిపాల్ ముందుగానే కాలేజిని మూసివేశారు.

ఆగస్టు 8 నుండి స్కూళ్ళన్నీ మూయబడివున్నందున పట్టణంలోని బాలబాలికలకు విద్యాబోధనలో జరిగిన ఆటంకానికి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

నర్సాపురం మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల సమస్య శాశ్వత పరిష్కారానికై తక్షణం పూనుకోవాలని పట్టణంలోని పలు సంస్థలవారు టెలిగ్రాంలు, పోస్టుకార్డుల ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భిక్షాటన

ఈ నెల 21 నుండి ఉపాధ్యాయులు యింటింటికీ తిరిగి భిక్షాటన కార్యక్రమం సాగిస్తున్నారు.

ఒక్క మున్సిపాలిటీలకు మాత్రమే యీ సౌకర్యాన్ని ప్రభుత్వం మొండిగా నిరాకరించటం, టీచర్లను బజారు పాల్జేయటం క్రమించరాని విషయం.

ఉపాధ్యాయులు వీధుల్లో భిక్షాటన చేయటకు దారితీసిన ప్రభుత్వ విధానాలకు బాధ్యులైన మంత్రులంతా రాజీనామా చేయటం వారి కనీస బాధ్యత.

సమస్య మరింత జటిలం కాక ముందే పై మూడు మునిసిపాలిటీలకు అధ్యాపక గ్రాంట్లు విడుదల చేయడమేగాక, మూడు శాఖల గ్రాంట్లు యిచ్చే విధానాన్ని నిర్ణయించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను

శ్రీవిజయరామరాజు ప్రకటన

నర్సాపురం, కదిరి, రాయదుర్గం మున్సిపల్ టీచర్లకు నెలలు తరబడి జీతాలు రాని దారుణ పరిస్థితిపై ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు ఒక ప్రకటన చేశారు. ప్రకటనలో యిలాపుంది:

శ్రీ సదసివంహం కమిటి నిపారసుల ప్రకారం విద్యా నిర్వహణకై మున్సిపాలిటీలకు నూటికి నూరుపాళ్ళు విద్యా గ్రాంటు ప్రభుత్వం యివ్వనందున ఆంధ్రప్రాంతంలో గల మున్సిపల్ టీచర్లకు నెలల తరబడి జీతాలు అందక అవస్థపడే స్థితి కొనసాగుతున్నది.

6 నెలలనుండి జీతాలులేక, గత్యంతరం లేక ఈ నెల 8 నుండి సమ్మె చేస్తున్న నర్సాపురం టీచర్లు సుబుందాలు గడపటం దుర్భరమై వీధుల్లో భిక్షాటన చేస్తున్నారు. కదిరి మున్సిపల్ టీచర్లు 4 నెలలనుండి వేతనాలు లేక నిరాహారదీక్ష సాగిస్తున్నారు. రాయదుర్గం టీచర్లకు యిదే పరిస్థితి ఎదురై, నిరాహార దీక్షకు నిర్ణయం తీసుకున్నారు. ఇంకెందరు యిలాంటి వర్గాలకు ఉపద్రవమిస్తారో తెలియదు

ఇతర అన్ని మేనేజిమెంట్లకు నూటికి నూరు పాళ్ళు విద్యా గ్రాంట్లు యిచ్చి.

తంతి-తపాల ఉద్యోగుల సమన్వయ సంఘం ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 26

తంతి - తపాలా జాతీయ సమ్మెకు అనుబంధింపబడిన విజయవాడనగర తంతి-తపాల ఉద్యోగుల సమన్వయ కమిటీ సమావేశం నేడు శ్రీ మొహమ్మద్ హారూన్‌రషీద్ అధ్యక్షతన జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ పి. రామమూర్తి, కన్వీనర్‌గా శ్రీ గుమ్మడి దినకరరావును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

జాతీయ తంతి తపాలా సమస్యల వివాదం తీర్పు

తంతి-తపాలబోర్డు అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 26

జాతీయ తంతి తపాలసమస్యవివాదంపై ఢిల్లీలోని సెడ్‌యూనియన్ల రిజిస్ట్రార్ యిచ్చిన తీర్పును తంతితపాల బోర్డు నేడు అంగీకరించినదని తీర్పు ప్రకారం సమస్యా అపీసు బేరర్లకు గుర్తింపు యిస్తుందని సమస్యా విడుదలచేసిన ప్రకటనలో వుంది.

సమస్యా అపీసు బేరర్ల వివాదం 1971 నవంబరులో కలకత్తాలో జరిగినవార్షిక సమావేశంలో తలెత్తింది.

శ్రీ ఓమ్‌ప్రకాష్ గుప్తా నాయకత్వాన గల అపీసు బేరర్ల ఎన్నిక సక్రమమేనదనీ, శ్రీ కె. జి. బోసు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కోరంలేదని అందువల్ల దాని నిర్ణయాలు చట్టబద్ధమైనవికావనీ రిజిస్ట్రార్ తీర్పు యిచ్చారు.

తంతి-తపాల ఉద్యోగుల సమన్వయ సంఘం ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 26

తంతి - తపాలా జాతీయ సమ్మెకు అనుబంధింపబడిన విజయవాడన

తి - తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య

కార్మికవర్గాలది 'వాపే'కాని 'బలం'

దనిధృవీకరించిన ఢిల్లీ తీర్పు

మార్క్సిస్టుపార్టీ ముఖా విచ్ఛిన్నకర చర్యల మూలంగా గుర్తింపు కోల్పోయిన తంతి-తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రాతినిధ్యం విషయమై ఏర్పడిన వివాదంపై యీనెల 25 వ తేదీన ఢిల్లీ క్రేజ్ యూనియన్ రికగ్నైజర్ యిచ్చిన తీర్పుతో తంతి-తపాలా కార్మికోద్యమంలో నూతనదశ ఏర్పడింది. శ్రీ ఓంప్రకాశ్ గుప్తా అధ్యక్షుడుగా, శ్రీ ప్రేమ్ నాథన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన నంస్థే జాతీయ సమాఖ్య మాత్రమే ప్రాతినిధ్య హోదా కలిగిందని ఆ తీర్పు ధృవపరచింది.

ఈ వివాదం పూర్వాపరాలు యివి:

1970 ఆగస్టులో విజయవాడలో జరిగిన ఫెడరల్ కౌన్సిల్ సమావేశంలో మార్క్సిస్టు పార్టీ నాయకులు కె. జి. బోస్ అధ్యక్షులుగాను, డి. ఎం. కె. పార్టీ వారినని చెప్పుకొనే ఎ. ఎస్. రాజన్ ప్రధాన కార్యదర్శిగాను తంతి తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్యను ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నిక తరువాతరంతమపడపులను ఎలాచాపాడుకోవాలనే లాపత్రియంలో 1968 సెప్టెంబరు నెలలో సమ్మెలకు గల్గిన నష్టాలు గురించి నట్టింతుకోసుందా తంతితపాలా దోడ్డఅధికార

వర్గంలో లాబూవీవర్గాను మరోవైపున తమ నవిరించు వారినందరిని రొంగింద వలనని ప్రజాస్వామ్య పద్ధతులను విడనాడి తమ ఏజంట్లలో క్రింది కమిటీలను వింపారు. ఉదాహరణకు తమిళనాడు రాష్ట్ర పోస్టుమెన్ సంఘం సమావేశంలోకేరళంఏమగుడు వద్దనుంది వచ్చిన పిల్లాడు నాదారంచేసికొని రాష్ట్ర సంఘాన్ని రద్దుచేసి తమ అనుయాయులతో అడ్‌హాక్ కమిటీని నియమించాడు అలాగే మదరాసు పట్టణంలోని ఆర్. ఎం. ఎస్. క్లాస్ iii సంఘంలో తమ అభ్యర్థులు ఓడిపోగా ఆ సంఘాన్ని రద్దుచేసి తమ మనవారిలో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు

హైదరాబాదు ఒరిసాస్ డిస్ట్రిక్టులో తమ ఏజంటుచే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపించనీయకుండా చేసి ఆ యూనియన్ రికగ్నిషన్ పోయేలాగా చేశారు. ఎస్. ఎం. ఎస్ థ్రీ. డివిజన్ మానవ తంగతి సంఘ ఎన్నికలో తమ అభ్యర్థి నికరంగా గెలిచినట్లు చెప్పుటానికి విలులేకపోవి కోర్టు వారు తీర్పు ఇచ్చినా ఖాతరు చేయక తమ అభ్యర్థినే డివిజనల్ కార్యదర్శిగా తలమడి చేసుకొంటున్నాడు. పశ్చిమ బెంగాలో పోస్టల్ యూనియన్ జరిగిన ఎన్నికల్లోతమ అభ్యర్థులు చిత్తుగా ఓడిపోయిననూ తమ తప్పుడుల్తో ప్రాంతి కార్యదర్శులని ప్రకటించుకొంటున్నారు.

ముఖా చర్యలకు ప్రతిఘటన

ఈ ముఖా చర్యల వల్ల తంతి తపాల ఉద్యోగుల జాతీయ సమాఖ్య మీద సాధారణ సభ్యులకు విశ్వాసం తగ్గడం ప్రారంభమైంది. ఈ పరిస్థితినిదృష్టిలోఉంచుకొని ఎదుర్కొందామని అఖిలభారతటెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి, అఖిలభారత ఆర్. యం. టి. యస్ టైల్ గార్డులు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి యగు కామ్రేడ్ ఓంప్రకాష్‌గుప్తా సంకల్పించారు. ఇతర జనరల్ సెక్రటరీలతో సంప్రదించారు. వారి సహకారు సహకార సానుభూతులతో కలకత్తాలో 1971 డిసెంబరులో జరిగిన ఫెడరల్ కౌన్సిల్ సమావేశంలో మార్క్సిస్టు పార్టీ గత సంవత్సరం కాలంలో అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలను, ముఖా రాజకీయాలను బహిర్గతం చేయ బూనినారు. ఆ ఫెడరల్ కౌన్సిల్ సమావేశంలో సమ్మెం క్రెడిన్షియల్స్ మీద అన్నటిజాతీయ సమాఖ్య అధ్యక్షులు కె. జి. బోస్ తన స్వంత విద్యార్థులను నియంత్రణ ఎద్దలిలో ప్రకటించారు. దానికి విరసనగా పెద్దాలీసభ్యులు ఆ స్థలంలోనే చేరుగానసమావేశమై విద్యార్థులు తీసికొని మూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కామ్రేడ్ ఓంప్రకాష్ గుప్తాను అధ్యక్షులుగాను, శ్రీ ఎ. ప్రేమ్ నాథన్‌ను ప్రధాన కార్యదర్శిగాను తంతి-తపాల ఉద్యోగుల జాతీయ సమాఖ్యను ఎన్నుకొన్నారు. ఈ జాతీయ సమాఖ్యలో రాష్ట్రస్థాయి సంస్థలుండగా కేవలం రెండు సంఘాలు మాత్రంమార్క్సిస్టుముఖావారిసాయకత్వంలో మిగిలివోయాయి. టెలిగ్రాఫ్ లైన్ మూడవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ హరి సుల్కార్ తమ సంఘం విజాతికి కట్టుబడి ఉంటుందని ఈ తరాదాలో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు.

గత డిసెంబరు నుంచి జాతీయ సమాఖ్య గుర్తింపు లేనందున ఈ వివాదం ట్రేడ్ యూనియన్ రికగ్నిషన్‌కు వదలివేయబడింది, వారు గత నెల్లు మాసాలుగా ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి 25-8.72 న శ్రీ ఓం ప్రకాష్‌గుప్తా అధ్యక్షులుగాను, శ్రీ ఎ. ప్రేమనాథన్‌గారు ప్రధాన కార్యదర్శిగాను తంతి తపాల ఉద్యోగుల జాతీయ సమాఖ్యను ఎన్నిక కాబడినట్లున్నూ, మార్క్సిస్టుపార్టీ ముఖావారి వాదనలు సరి కావనియునూ తీర్పునిచ్చారు.

శ్రీ ఓంప్రకాష్‌గుప్తా, శ్రీ ప్రేమనాథన్ గారలు గత 20 సంవత్సరాలుగా తంతి తపాల కార్మికోద్యమమునకు అశేష త్యాగం చేసి అనుభవం కలిగిన కార్యకర్తలు వారి నాయకత్వంలో. శ్రమంగా మారుతున్న మన దేశ రాజకీయ పరిస్థితులను సరిగా అవగాహనం చేసికొని తంతితపాల ఉద్యోగుల కార్మిక ఉద్యమం సరియైన, సంగాలో ముందుకు సాగుతుందని విశ్వసించవచ్చు.

కేంద్రం తనబాధ్యతను విస్మరించరాదు

పశ్చిమబెంగాల్ సమస్యలపై ఇంద్రజిత్‌గుప్తా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఆర్థిక రంగంలో పశ్చిమ బెంగాల్ ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం తన హామీలను అమలుపరచాలని, దార్యతలను నెరవేర్చాలని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా నేడు లోక్‌సభలో డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ సమస్యలపై అనధికార తీర్మానాన్ని ప్రవేశపెడుతూ పశ్చిమ బెంగాల్ విషయంలో కేంద్రం తన దార్యతలను విస్మరించరాదని అయన హెచ్చరించారు.

తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్, విమానయాన శాఖమంత్రి దాసరి కుమారమంగళం, జల, విద్యుత్ శాఖ మంత్రి వాల్టర్ కె. యల్. రావులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కేంద్రం ప్రయత్నించగలదని హామీ యిచ్చారు.

తరతరాల సమస్యలేకాక అనేక సమస్యలను వారసత్వం ఎదుర్కొన్నదని, అందుచేత ఆ రాష్ట్రానికి సహాయం చేయడంలో ప్రత్యేక ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందని శ్రీ డి. పి. ధార్ తెలిపి చేశారు.

జాబ్ రుసలను క్రమబద్ధం చేయాలన్న శ్రీ ఇంద్రజిత్ గుప్తా సూచనను మంత్రి అంగీకరించారు.

పాక్‌లోని భారతీయులకు అనుమతి

ఇస్లామాబాద్, ఆగస్టు 24

గత డిసెంబరు యుద్ధానంతరం పాకిస్తాన్‌లో చిక్కుపడిపోయిన 6,100 మంది భారతీయులు స్వేచ్ఛగా పాకిస్తాన్‌ను వదలి వెళ్ళవచ్చునని పాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

బ్యాంకు దోపిడికి విఫల ప్రయత్నం

హైదరాబాద్, ఆగస్టు 26

ముసుగులేసుకొని, చేతుల్లో పిస్తోళ్ళు పట్టుకొని ఇద్దరు వ్యక్తులు మెహదీ పట్నం సిండికేట్ బ్యాంకు కార్యాలయంలో తొరబడ్డారు దోపిడీ చేయాలని విఫల ప్రయత్నం చేశారు

పోలీసుల కథనం ప్రకారం ఇతరులు గుర్తించడానికి వీలు లేకుండా ఎర్రని ముసుగులు వేసుకొని బ్యాంకులో తొరబడిన ఇద్దరు వ్యక్తులు బ్యాంకు సిబ్బందిని బెదిరించారు.

ఆ తరువాత మేనేజర్‌ను, సిబ్బందిని పిస్తోళ్లు పట్టుకుని చేతులు పైకెత్తమన్నాడు

సిబ్బందిలో కొందరు ఎలాగోలా పిందు కొని బ్యాంకునుంచి బయట రోడ్డుమీద పడి అరుపులు ప్రారంభించారు

ఇది విన్న ఆ ఇద్దరువ్యక్తులు తప్పించుకొని పారిపోయారు.

ఒంటె విహారం

బమ్మం, ఆగస్టు 27

ఈ రోజు ఉదయం యిక్కడ కొచ్చిన సర్కస్ కంపెనీ ఒంటె కట్టు తెంచుకుని స్వైరవిహారం చేసింది.

కట్టు తెంపుకున్న ఒంటె ఆస్పత్రిలో ప్రవేశించి చెట్లను పీకివేసింది అక్కడే వున్న ఆస్పత్రి వంటవాణిని కార్మికుడు శ్రీ దుర్గయ్యను ఒంటె తన్నినందువల్ల ప్రమాదకర పరిస్థితిలో ఆస్పత్రిలో చేర్చారు

శ్రీ సారథీస్టూడియోస్‌వారి

అత్తీయులు

సినిమా ప్రకటనలు

తప్పక చూడండి!

67 వ రోజు

ఉషశ్రీవారి

మానవుడు-దానవుడు

కృష్ణ సమర్పించు

జయప్రద విజయం

పండంటి కాపురం

18 వ రోజు

శ్రీ సంజీవి మూవీస్...

నీతి నిజాయితీ

దర్శకత్వం: నిర్మాత: శ్రీనివాస

పూర్తి వినోదభరిత చిత్ర

మారుతీలో

శ్రీరామ పిక్చర్స్

నిజం నిరూపిస్తా

(పూర్తి రంగుల చిత్రం)

రాజకుమారిలో

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

దత్తపుత్రుడు

(పూర్తి రంగుల చిత్రం)

54 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం, 1984

జారీ విలువ రూ. 100 శాతం

ఋణ సేకరణ 1972 సెప్టెంబరు 4 న

ప్రారంభమవుతుంది

సుమారు రు. 90.50 కోట్ల మొత్తం వసూలుకాగానే నోటీసు లేకుండానే ఋణసేకరణ నిలిపివేయబడుతుంది. ఏటి పరిస్థితిలోనూ 1972 సెప్టెంబరు 9 న వసూళ్ళ ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరగదు.

పేర్కొన్న కార్యాలయాలలో ఋణ సేకరణకు దరఖాస్తులు స్వీకరించబడతాయి

(ఎ) అహమ్మదాబాదు, బెంగుళూరు, బొంబాయి (ఫోర్టు మరియు బైకుల్లా), కలకత్తా, హైదరాబాదు (సైఫాబాదు, సచివాలయం రోడ్డులోని 6-1-56 అనుబంధ భవనంలో), కాన్పూరు, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీ, పాట్నాలలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

(బి) జైపూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీరు, మరియు జైపూరు బ్రాంచి.

(సి) హైదరాబాదుమినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ వ్యవహారాలు నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచి కార్యాలయాలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచి కార్యాలయాలు.

(డి) సి. అంశంలో పేర్కొన్న బ్యాంకులు లేనిచోట్ల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైన పేర్కొన్న కార్యాలయాలు లేక బ్రాంచీల నుంచి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రు. పై.
1.	వేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0-50
2.	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	100	2-00
3.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగొను	టాల్‌స్టాయ్	24	0-60
4.	కొమ్ముల గొర్రెపిల్ల	పుహర్‌బేక్ బెయ్‌పెనారియేవ్	24	0-80
5.	అన్నిటికంటె బలమైన దెవరు?	వలేటియ్‌సూస్లోవ్	24	0-80
6.	మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0-50
7.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్టో	16	0-50
8.	కథలు	గోర్కీ	182	2-40
9.	జమీల్యా	టి. మాతోవ్	100	0-40
10.	తొలి ఉపాధ్యాయుడు	"	104	0-70
11.	హానీకేక్స్ పెరతానూ-తాయం పెరతానూ	కాత్యానా మాత్రినా	24	1-00
12.	నిత్యజీవితంలో లౌకిక శాస్త్రం !!	యాకొవ్ పెరెల్మాన్	294	3-70
13.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	365	1-40
14.	కార్మికవర్గం అంతర్జాతీయత	"	410	2-50
15.	వీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2-50
16.	అతివాద బాల్యచాపల్యమూ - పెటిబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0-60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	138	4-00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకో	228	3-00
19.	మనం చూడని ప్రపంచం	లెవెనొర్కోత్	208	4-40
20.	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4-00
21.	ఆదుకున్న చరిత్ర	ఎ. వి. ఎఫిమొవ్	603	9-00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిక్	100	1-70
23.	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. ఆఫనాసియేవ్	615	5-00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. పెల్‌మాక్	230	3-00

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్

ఏలూరు రోడ్డు - విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజార్ - హైదరాబాద్

ADMARK

న్యూఢిల్లీ, ఆగస్టు 25

పార్లమెంట్ పరిశ్రమలో సమ్మెను గురించి కేంద్ర మంత్రివర్గం నేడు క్లుప్తంగా సమీక్షించింది. కార్మికుల డిమాండ్లు- దీనివల్ల సిమెంటు పరిశ్రమపై పడే భారాన్ని గురించి కేంద్ర మంత్రివర్గం త్వరలో పరిశీలిస్తుందని భావించబడుతోంది.

మేము పొగాకు పండించే రైతులము కాకపోయినా, సరిఅయిన ఉత్పత్తి పద్ధతులను ఎందుకు అభివృద్ధి చేస్తున్నాం?

మేము పొగాకు పండించం. కాని, ఆధునిక పద్ధతులలో పొగాకు పంటను నిర్వహించుటకు కావలసినదంతా చేస్తాం. ఎందుకు?

పొగాకు ప్రాముఖ్యమైన వాణిజ్య పంట. రైతులు దీనిని శాస్త్రీయంగా ఎట్లు నిర్వహించాలని తెలుసుకోగోరుదురు. దాని తెలియజేయటం, తెలిసినవారి ప్రథమ కర్తవ్యం. మేము అదే చేస్తున్నాం. మేము పంట తీరును బట్టి, నేలను బట్టి, వర్షపాతమును బట్టి, వివిధ ప్రాంతములకు అనుగుణంగా, పొగాకు పంట ఉత్పత్తి చేసే సరియైన పద్ధతులను రూపొందించాం. ఫలితం: రైతుకు రసాయనిక ఎరువు భూమికి ఏ విధంగా వేయాలో, ఆరోగ్యకరమైన నాటును ఎట్లు పొందాలో తెలుసు. సరియైన నారు మళ్ళను పెంచటం, సరిగా మొక్క నాటటం, కలుపు తీయటం, తల కొట్టటం, ఆకు తెంచటం, సరియైన పద్ధతులలో పందె వేయటం వలన కలిగే లాభములు ఏమిటో, రైతు అవగాహన చేసుకోగలుగుతున్నాడు. ఎన్ని ఎకరాల పంటకు, బారనుల కోసం, ఎంత స్థలము కావాలో, ఏ విధంగా పంట మార్పిడి చేయాలో, అతనికి తెలుసు.

ఇటువంటి తర్ఫీదూ, దృక్పథమే, ఇతనిని దేశములో ప్రముఖ ప్రగతిశీలురైన రైతులతో అతనికి సలహా కావలసినప్పుడు, ఇవ్వటానికి, తెలిసినవారైనా అవసరం.

ఐ ఎల్ టి డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి— పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

విశాలాంధ్ర విద్యానవమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు ఎడిటర్: పి. రామచంద్రరావు; ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57